**Paddy (2017-2018)**

| Sl.No. | Date of Dissemination | Message |
|---|---|---|
| 1 | 06-06-2017 | విత్తనశుద్ధి: విత్తనం మరియు నేల ద్వారా వ్యాపించే తెగుళ్ళ నివారణకు కిలో విత్తనానికి 10 గ్రా. ట్రైకోడర్మా/సూడోమోనాస్ తో కలిపి విత్తనశుద్ధి చేయాలి. |
| 2 | 20-06-2017 | నారుమడి లో కలుపు నివారణకు బ్యూటాక్లోర్ 50 మి.లీ. లేదా ప్రెటిలాక్లోర్ + సేఫనర్ 25 మి.లీ. ఏదైనా ఒక దానిని ఎకరానికి సరిపడే నారుమడికి 5 లీటర్ల నీటిలో కలిపి విత్తిన 8-10 రోజులకు పిచికారి చేసుకొనవలెను. |
| 3 | 29-06-2017 | ధీర్ఘకాలిక వరి వంగడాలు నారు పోసుకునే సమయం దాటిపోయింది. రైతులు మధ్యకాలిక రకాలైన సోమనాథ్ (డబ్ల్యూజీఎల్-347), వరంగల్ సన్నలు (డబ్ల్యూజీఎల్-32100), పొలాస ప్రభ (జేజీఎల్-384), విజేత (ఎంటీయు-1001) లను జులై 10వ తేదీలోపు  నారు పోసుకుంటే అధిక దిగుబడులను సాధించవచ్చు. |
| 4 | 29-06-2017 | వరిలో విత్తనశుద్ధి పాటించాలి. పొడి విత్తనశుద్ధికి 1 కిలో విత్తనానికి 3 గ్రా. కార్బెండజిమ్ లేదా తడి వత్తనశుద్ధికి 1 కిలో విత్తనానికి 1 గ్రా. కార్బెండజిమ్‌తో విత్తనశుద్ధి చేయాలి. |
| 5 | 19-07-2017 | ఎకరాకు సరిపోవు నారుమడికి 800గ్రా.కార్బోఫ్యూరాన్ 3జి  గుళికలు నారు తీయుటకు వారం రోజుల ముందు వాడాలి |
| 6 | 19-07-2017 | నాట్లు వేయుచున్న రైతులు ప్రతీ రెండు మీటర్ల నాటుకు ఒక అడుగు కాలి బాటలను వదలాలి. |
| 7 | 24-07-2017 | వరి నాట్లు వేసే రైతులు విధిగా ఎకరాకు 20 కిలోల జింకు సల్ఫేటు దుక్కిలో వేయవలెను.కాంప్లెక్స్ ఎరువులతో జింకును కలిపి వాడరాదు. |
| 8 | 24-07-2017 | సకాలంలో నాట్లు పూర్తిచేయవలెను |
| 9 | 24-07-2017 | నాట్లు వేసిన 3 నుండి 5 రోజులలో ఎకరాకు ఒక లీటరు బ్యుటాక్లోర్ లేదా అర లీటరు ప్రెటిల్లాక్లోర్ 20 కిలోల ఇసుకలో కలిపి చల్లవలెను |
| 10 | 08-08-2017 | నాట్లు కొనసాగుచున్నవి. స్వల్ప కాలిక రకాలను మాత్రమే ఈ నెల చివరి వరకు నాటవచ్చు |
| 11 | 08-08-2017 | కాండము తొలుచు పురుగు నివారణకు 3జి లేదా 4జి గుళికలను 10/8 కిలోల మోతాదులో ఎకరాకు వాడాలి |

| | | |
|---|---|---|
| 12 | 08-08-2017 | నాట్లు వేసి 15 నుండి 20 రోజులు గడిచిన ఎడల బిస్పైరిబాక్ సోడియం 100 మి.లీ. ఎకరానికి పిచికారి చెసి వెడల్పాకు మరియు సన్నని ఆకు కలుపును నివారించుకోవచ్చు |
| 13 | 08-08-2017 | గట్ల వెంట పెరిగే కలుపును వెంటవెంటనే తొలగించాలి |
| 14 | 21-08-2017 | పైపాటుగా వరిలో 35 కిలోలకు మించకుండా యూరియాను బురద పదనులో చల్లాలి.చల్లిన 24 గంటల తరువాత నీరు పెట్టాలి |
| 15 | 21-08-2017 | జింకు లోప నివారణకు 400 గ్రాముల జింకు సల్ఫేటు ఎకరమునకు వారము వ్యవధితో రెండు సార్లు పిచికారి చేయాలి |
| 16 | 28-08-2017 | వరిలో పచ్చ కొమ్ము పురుగు ఆశించినది. నివారణకు క్వినల్ఫాస్ ఎకరానికి 400 మి.లీ.  లేదా క్లోర్పైరిఫాస్ 20 ఇ. సి. ఎకరానికి 500 మి.లీ. పిచికారి చేయాలి. పై మందులతో కాండము తొలుచు పురుగును కూడా అదుపులో ఉంచవచ్చు. |
| 17 | 28-08-2017 | కాండము తొలుచు పురుగు నష్టము 10 శాతమునకు మించినచో లేదా కుదురుకు ఒక గ్రుడ్ల సముదాయము గమనించిన ఎడల కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 400 గ్రాములు ఒక ఎకరమునకు పిచికారి చేయవలెను |
| 18 | 04-09-2017 | వరిలో ఆకు నల్లి:  ఆకులపై చిన్న తెలుపు మచ్చలు ఏర్పడి క్రమేపి ఎరుపు రంగుకి మారి దూరం నుండి పొలం ఎండి పోయినట్లు కనిపిస్తే నివారణగా నీటిలో కరిగే గంధకం 3 గ్రా. లేదా డైకోఫాల్ 5 మి. లీ మందును లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. |
| 19 | 11-09-2017 | మొగి పురుగు నివారణకు ట్రైకోగ్రామ గుడ్డు పరాన్నజీవి ఎకరానికి 20,000 చొప్పున వదలాలి. కార్టాప్ హైడ్రోక్లోరైడ్ ఎకరానికి 400 చొప్పున పిచికారి చేయాలి. |
| 20 | 18-09-2017 | జింకు లోప నివారణకు ఎకరాకు 400 గ్రాముల జింకు సల్ఫేటు పిచికారి చేయాలి. ఆకు మచ్చ తెగులు నివారణకు మాంకోజెబ్-M 45ఎకరాకు 400 గ్రాములు పించ్చకారి చేయాలి |
| 21 | 02-10-2017 | సుడి దోమ:- సన్న రకాలకు సుడి దోమ అశించింది. నివారణకు నీటి మట్టము తగ్గించాలి. పాయలు ఏర్పాటు చేయాలి. మొదళ్ళపై పడునట్లు డిడివిపి 100 మి.లి.+ఎసిఫేట్ 350 గ్రాములులేదా ఎథోఫెన్ ప్రాక్స్ 400మి.లీ. లేదా.కొత్త మందు పైమెట్రోజైన్ (ఛెస్) ఐతే 120 గ్రాములు పిచికారి చేయాలి. |
| 22 | 09-10-2017 | వరి పైరులో కంకి నల్లి మరియు గింజ మచ్చ ఆశించింది .నివారణకు ప్రొఫెనోఫాస్ 400మి. లి . ప్రొపికానజోల్ 250 మి. లి. కలిపి పిచికారీ |

| | | |
|---|---|---|
| | | చేయాలి |
| 23 | 16-10-2017 | వరి గింజ మచ్చ తెగులు ఆశించినది. నివారణకు స్పైరోమెసిఫెన్ @ 250 మి.లీ. ఎకరానికి + ప్రోపికొనజోల్ 250 మి.లీ.కలిపి సాయంత్రం వేలలో పిచికారి చేయాలి. |
| 24 | 23-10-2017 | సుడిదోమ నివారణకు డైనోటెఫ్యూరాన్(టోకెన్/ఓషిన్) ఎకరానికి 80 గ్రా. లేదా పైమెట్రోజైన్ (చెస్) ఎకరానికి 120 గ్రా. వరి మొక్కల మొదళ్ళపై పొలంలో నీటిని తీసి పిచికారి చేయాలి. |
| 25 | 06-11-2017 | మెడవిరుపు తెగులు నివారణకు 120 గ్రా. ట్రైసైక్లాజోల్ లేదా 400 మి.లీ. ఐసోప్రోథయోలేన్ ఎకరాకు వాడాలి. |
| 26 | 07-11-2017 | ఆలస్యంగా నాట్లు వేసిన చోట దోమ పోటు ఆశించినది .నివారణకు దగ్గరగా పాయలు తొక్కి నీటి మట్టము తగ్గించి మొక్క మొదళ్ళపై పడు విధముగా ఈ దిగువ మందులను పిచికారీ చేయాలి .<br>1 . డైక్లోరోవాస్ 200 మి.లి + అసిఫేట్ 500 గ్రాములు కలిపి మొక్క మొదళ్ళపై పడు విధముగా మందులను పిచికారీ చేయాలి<br>2 . పైమెట్రోజాయిన్ 120 గ్రాములు కలిపి మొక్క మొదళ్ళపై పడు విధముగా మందులను పిచికారీ చేయాలి |
| 27 | 13-11-2017 | కోతలకు సిద్ధము గా ఉన్నది. ఈ దశలో పాయలు చేసి నీటి మట్టము తగ్గించాలి. రెల్ల రాల్చు పురుగు నివారణకు క్లోరిపైరిఫాస్-20 ఈసీ 600 మిలి + 200 మిలి డిడివిపి కలిపి ఎకరాకు సాయంత్రపు సమయములో పిచికారీ చేయాలి. యాసంగి వరి నార్లు అనురాధ కార్తి నవంబరు 20 నుండి పోసుకోవాలి |
| 28 | 20-11-2017 | ఇప్పుడు వరి నార్లు వేసుకోవచ్చు. బతుకమ్మ,కూనారం సన్నాలు, యం. టి. యు.-1010 వంటి రకాలను వేసుకోవచ్చు. తెలంగాణ సోనా రకాన్ని డిసెంబర్ 10 తదుపరి నార్లు పోసుకోవాలి. విత్తనానికి ఒక కిలో కు 10 మీ.లి. సూడోమోనాస్ తో విత్తన శుద్ధి చేయాలి |
| 29 | 27-11-2017 | బతుకమ్మ, కునారం సన్నాలు ఐ.ఆర్ 64, లేదా MTU-1010 రకాల నార్లు వేసుకోవచ్చు.విత్తనశుద్ధి కార్బెండజిమ్ కిలో విత్తనానికి ఒక గ్రాము చొప్పున కలపాలి. తెలంగాణ సోనా రకాన్ని డిసెంబర్ 10 తదుపరి నార్లు పోయాలి.ఈ రబి కాలములో జింక్ సల్ఫేట్ నారుమడి అడుగులో ఒక కిలో వేయాలి |
| 30 | 04-12-2017 | విత్తనాన్ని ౩౦ గ్రాముల కార్బెండజిమ్-50 తో శుద్ధి చేసి నారు మళ్లు |

| | | |
|---|---|---|
| | | వేయాలి. ఒక కిలో జింక్ అడుగున వేయాలి. ఒక బండెడు పశువుల ఎరువు వేస్తే చలిని తట్టుకుంటుంది. అడుగున 6 కిలోల సూపర్ వేయండి. సూపర్ మరియు జింక్ కలపరాదు. |
| 31 | 18-12-2017 | ఎకరాకు సరిపోవు నారుమడికి ఒక కీలో కార్బోఫ్యురాన్ -3 జి గుళికలు తప్పనిసరిగా వాడాలి |
| 32 | 26-12-2017 | చలి అధికంగా ఉన్నందున, నారు మడులు పసుపు వర్ణము లోకి మారి ఎర్ర బారు తున్నాయి. అధిగమించుటకు జింక్ సల్ఫేట్ 2 గ్రాములు మరియు 19 -19 -19 ఎరువును 10 గ్రాములు కలిపి పిచికారీ చేయాలి.. ఉదయపు బావి లేదా బోరు బావి గోరు వెచ్చని నీటి ని పారించాలి |
| 33 | 04-01-2018 | వరి నారు కట్టలను సూడోమోనాస్ 5 గ్రాములు లీటరు నీటికి చొప్పున కలిపిన ద్రావణములో అర గంట సేపు నాన బెట్టి నాటుకొవాలి. ప్రతి 2 మీటర్ల నాటుకు ఒక అడుగు కాలి బాటలు వదలాలి. |
| 34 | 11-01-2018 | నాటు పూర్తి అయిన 3 రోజుల లోపు ప్రేటిలాక్లోర్ కలుపుమందు అర లీటర్ ఎకరాకు తగినంత ఇసుకతో కలిపి చల్లాలి. |
| 35 | 18-01-2018 | జింక్ లోపే నివారణకు 400 గ్రాముల జింక్ సల్ఫేట్ ను 5 రోజుల వ్యవధితో రెండు పర్యాయములు పిచికారీ చేయాలి. లేదా చీలేటెడ్ జింక్ ను 250 గ్రాముల చొప్పున 5 రోజుల వ్యవధితో రెండు పర్యాయములు పిచికారీ చేయాలి. |
| 36 | 01-02-2018 | ఆకు మచ్చ తెగులు మరియు జింక్ లోపము నివారణకు చీలేటెడ్ జింక్ 300 గ్రాములు మరియు సాఫ్ పొడి మందు 400 గ్రాములు కలిపి పిచికారీ చేయాలి. |
| 37 | 11-02-2018 | ఆకు మచ్చ తెగులు మరియు జింక్ లోపము నివారణకు చీలేటెడ్ జింక్ 300 గ్రాములు మరియు సాఫ్ పొడి మందు 400 గ్రాములు కలిపి పిచికారీ చేయాలి |
| 38 | 11-02-2018 | పొలము గట్లపై కలుపుని నిర్మూలించాలి. ఒక అంగుళము మించకుండా నీరు పెట్టాలి. |
| 39 | 11-02-2018 | పై పాటుగా కాంప్లెక్స్ ఎరువులు వాడరాదు. కేవలము యూరియా ఎకరాకు 35-40 కిలోల మోతాదు మించకుండా బురద పదును లో చల్లాలి |
| 40 | 28-02-2018 | మొగి పురుగు నివారణకు కెల్డాన్ -4 G 8 కిలోలు లేదా FERTERA గుళికలు ఎకరాకు 4 కిలోలు పలుచగా నీరుంచి చల్లాలి . |

| | | |
|---|---|---|
| | | గట్లపై కలుపు మొక్కలను ఎప్పటికప్పుడు తొలగించాలి |
| 41 | 06-03-2018 | అగ్గితెగులు నివారణకు భీమ్,సివిక్ @ 120గ్రామ్స్/ఎకరా పిచికారీ చేయాలి |
| 42 | 06-03-2018 | ఆకు మచ్చతెగులు నివారణకు సాఫ్ @ 400గ్రామ్స్/ఎకరా పిచికారి చేయాలి |
| 43 | 06-03-2018 | జింక్ లోపం ఉన్నట్లయితే నివారణకు 250-300గ్రామ్స్ /ఎకరా పిచికారి చేయాలి |
| 44 | 19-03-2018 | అగ్గి తెగులు నివారణకు ట్రైసైక్లోసోల్ @ 0.6ml/lit, ఐసోప్రోతాయోరెన్ @ 1.5ml/lit, కాసుగామైసిన్ @ 2.5ml/lit నీటికి పిచికారి చెయాలి |
| 45 | 19-03-2018 | కంపు నల్లి నివారణకు క్లోరొపైరిఫాస్ @ 2.5ml/lit నీటికి పిచికారి చేయాలి |
| 46 | 19-03-2018 | పొట్ట దశలో కాండం తోలుచు పురుగు నివారణకు క్లోరాన్ట్రానిలిప్రోల్ @ 0.3 ml/lit నీటికి పిచికారి చెయాలి |

**Cotton (2017-2018)**

| Sl.No. | Date of Dissemination | Message |
|---|---|---|
| 1 | 19-05-2017 | అనేక రకాలైన చీడపీడలను మరియు తెగుళ్ళను నివారించుకొనుటకు వేసవి లో లోతు దుక్కులు దున్నుకోవడం తప్పనిసరి |
| 2 | 06-06-2017 | ప్రత్తి పంటను జూన్ నెలలో ఎంత త్వరగా విత్తుకుంటే అంత మంచి దిగుబడులు వస్తాయి. వర్షాధారంగా ప్రత్తిని పండించు రైతులు కనీసం రెండు మంచి వర్షాలు అనగా 60 మి.మీ. వర్షపాతం పడిన తరువాత ప్రత్తిని విత్తుకుంటే మొలక శతం బాగా వచ్చి, పంట దిగుబడులు పెరుగుతాయి. |
| 3 | 20-06-2017 | రసం పీల్చే పురుగుల నివారణ కొరకు ప్రత్తి విత్తే ముందు చేను చుట్టూ రెండు లేక మూడు సాళ్ళలో ఒత్తుగా జొన్న లేదా మొక్కజొన్నని రక్షక పంటగా వేసుకోవాలి. |
| 4 | 29-06-2017 | ప్రత్తి విత్తినాక 48 గంటలలోపు లేదా 2 రోజుల లోపు భూమిలో తేమ ఉన్నప్పుడు కలుపు మొలవకుండా పెండిమిథాలిన్ (స్టాంప్) 5 మి.లీ. లీటరు నీటికి కలుపుకొని పిచికారి చేసుకున్నట్లైతే దాదాపు 30 నుండి 40 రోజుల వరకు కలుపు లేకుండా చూసుకోవచ్చు. |
| 5 | 29-06-2017 | తొలి దశలో పురుగు కనిపించిన వెంటనే విచ్చలవిడిగా రసాయన మందులు పిచికారి చేయరాదు. |
| 6 | 29-06-2017 | వీలైతే ప్రత్తి చుట్టూ 2-3 వరుసలలో ఒత్తుగా జొన్న పంటను రక్షక పంటగా విత్తుకోవాలి |
| 7 | 19-07-2017 | ప్రత్తి 20, 35 మరియు 60 రోజుల దశలో కాండమునకు మోనోక్రొటోఫాస్, నీరు 1:4 నిష్పత్తి లేదా ఇమిడాక్లోప్రిడ్, నీరు 1:20 నిష్పత్తి లో కలిపి లేత ఆకు పచ్చ కాండము భాగమునకు పూసి రసం పీల్చు పురుగులను(పచ్చ దోమ, తెల్ల దోమ, పేను, తామర పురుగు) నియంత్రించాలి. |
| 8 | 19-07-2017 | ప్రత్తి లో వేరు కుళ్ళు తెగులును నివారించేందుకు ట్రైకోడెర్మా విరిడి 10గా. లీటరు నీటికి కలిపి మొక్కల మొదళ్ళలో పోయాలి. లేదా 10 లీటర్ల నీటిలో 30 గ్రా. కాపర్ ఆక్సి క్లోరైడ్ మరియు 1గ్రా. స్ట్రెప్టోసైక్లిన్ 1గ్రా. చొప్పున కలిపి మొక్క మొదలులో పోయాలి. |
| 9 | 19-07-2017 | పైపాటుగా కాంప్లెక్స్ ఎరువులు కాకుండా యూరియా మరియు పొటాష్ ఎరువులను సిఫారసు చేసిన మోతాదు లో వాడాలి. |

| | | |
|---|---|---|
| 10 | 25-07-2017 | పొలం గట్ల వెంట పెరిగే కలుపు మొక్కలను వెంటవెంటనే నివారించవలెను |
| 11 | 25-07-2017 | నేలలో సరైన తేమను చూసుకొని సిఫారసు చేసిన మోతాదులో యూరియ (30 కిలోలు) మరియు పొటాష్(10 కిలోలు) పైపాటుగా 4 విడతలలో వేయాలి |
| 12 | 25-07-2017 | బెట్ట(పొడి) వాతావరణంలో రసం పీల్చే పురుగుల ఉధృతి పెరుగుతుంది. ఆప్రమత్తంగా ఉండాలి |
| 13 | 08-08-2017 | బెట్ట పరిస్తితుల నుండి పైరుని కాపాడుకునేందుకు లీటరు నీటికి 5 గ్రాముల చొప్పున 13-0-45 లేదా లీటరుకు 10 గ్రాముల చొప్పున యూరియా కలిపి పిచికారి వేయాలి |
| 14 | 08-08-2017 | పేను నివారణకు లీటరు నీటికి 1.6 మి.లీ. మోనోక్రోటోఫాస్ లేదా 1.5 గ్రా.  అసిఫేట్ కలిపి పిచికారి చేయాలి |
| 15 | 16-08-2017 | గులాబి రంగు కాయ తొలుచు పురుగు ఆశించినది. అప్రమత్తంగా ఉండాలి. ఎకరాకు 8 చొప్పున లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకోవాలి. బుట్టలో 8 కన్నా ఎక్కువ రెక్కల పురుగులు పడినట్లైతే సస్య రక్షణ చేపట్టాలి. ట్రైకోగ్రామ గుడ్డు పరాన్న జీవిని ఎకరాకు 20వేల చొప్పున వారమునకు ఒక పర్యాయము నాలుగు వారాలు విడుదల చేయాలి. దిగువ క్రిమి సంహారక మందులను మార్చి మార్చి వాడాలి. ప్రొఫెనోఫాస్ 400 మి. లి./ఎకరాకు లేదా థయోడికార్బ్ 250గ్రా./ఎకరాకు. వాడాలి. |
| 16 | 16-08-2017 | జింకు లోపము ఉన్న ఎడల 400గ్రాముల జింకు సల్ఫేటు/ఎకరాకు వాడాలి |
| 17 | 29-08-2017 | ప్రత్తిలో పేను, పచ్చదోమ తామర పురుగుల నివారణకు ఎకరమునకు అసిటామాప్రిడ్ 50 గ్రాములు లేదా ఇమిడాక్లోప్రిడ్ 60 మి.లీ. లేదా థయోమిథాక్సాం 50 గ్రాములు ఎకరానికి మార్చి మార్చి వాడాలి. |
| 18 | 29-08-2017 | తెల్ల దోమను నియంత్రించుటకు ఎకరాకు 20 పసుపు రంగు జిగురు ఆట్టాలను చేనులో అక్కడక్కడ అమర్చాలి. |
| 19 | 29-08-2017 | తెల్లదోమ ఉధృతి అధికమైతే ట్రైఅజోఫాస్ ఎకరాకు 400 మి.లీ. పిచికారి చేయాలి |
| 20 | 04-09-2017 | పత్తి పంటలో తెల్ల దోమ నివారణకు ఎకరాకు 20 పసుపు రంగు జిగురు అట్టలను ఏర్పాటు చేయాలి.  ట్రైఅజోఫాస్ 400 మి. లీ. ఎకరాకు పిచికారి చేయాలి. |

| | | |
|---|---|---|
| 21 | 25-10-2017 | ఆకు మచ్చ తెగులు నివారణకు కాపర్ ఆక్సి క్లోరైడ్ 600 గ్రా.+ ప్లాంటోమైసిన్ 50 గ్రా.కలిపి ఎకరానికి పిచికారి చేయాలి |
| 22 | 28-11-2017 | గులాబీ రంగు పురుగు నిద్ర (ప్యూపా) దశలు నేలలో గడుపుతాయి . ఈ దశలో నీరున్న చోట తేలికపాటి తడి ఇవ్వాలి. దానివల్ల నిద్ర దశ పురుగులు ఊపిరి ఆడక చనిపోతాయి. |
| 23 | 04-12-2017 | పంటను పొడిగించవద్దు. పెసర లేక మొక్కజొన్న పంటలు వేయవచ్చు. పత్తి మోళ్లను shredder సాయం తో ముక్కలు గా చేయాలి. చెత్తను కుళ్లింప చేయు జీవన ఎరువును వాడాలి |
| 24 | 28-12-2017 | జిన్నింగ్ మిల్లుల చుట్టు ప్రక్కల పేరుకొని ఉన్న గుడ్డి పత్తి ,అవశేషాలు పూర్తిగా తొలగించి నశింప చేయాలి. పత్తి మోళ్లను shredder పరికరంతో ముక్కలుగా చేయాలి. |
| 25 | 09-01-2018 | పంటను పొడిగించ రాదు. మోళ్లను , పంట అవశేషాలను కాల్చి వేయాలి. నీటి సౌకర్యము ఉన్న చోట పెసర లేదా నువ్వు పంటలను విత్తుకోవాలి. |
| 26 | 19-01-2018 | పంటను పొడిగించ రాదు. మోళ్ళను, అవశేషాలను కాల్చి వేయాలి. లేదా రోటవేటర్ లేదా shredder తో కలియ దున్నాలి. |
| 27 | 19-01-2018 | పంట అవశేషాలను వేస్ట్ డీకంపోజర్ వాడి సేంద్రియ ఎరువుగా మార్చుకోవచ్చు. |
| 28 | 31-01-2018 | పత్తి పొరక,/కట్టెను ముక్కలుగా చేసి వేస్ట్ డీకంపోజర్ ( waste decomposer)తో సేంద్రియ ఎరువుగా మార్చాలి. పంటను పొడిగించరాదు. |
| 29 | 06-03-2018 | పంటను కొనసాగించరాదు, మోళ్ళను shredder తో ముక్కలుగా కత్తిరించాలి. |
| 30 | 26-03-2018 | పొరుకను ముక్కలుగా చేసి నేలలో కలియదున్నాలి. అనుమతిలేని బిజీ -3 పత్తి విత్తనాలను కొనుగోలు చేయరాదు. |

**Chilli (2017-2018)**

| Sl.No. | Date of Dissemination | Message |
|---|---|---|
| 1 | 19-05-2017 | అనేక రకాలైన చీడపీడలను మరియు తెగుళ్ళను నివారించుకొనుటకు వేసవి లో లోతు దుక్కులు దున్నుకోవడం తప్పనిసరి. |
| 2 | 08-08-2017 | ప్రధాన పొలమునకు ఎకరాకు 20 బండ్లకు తగ్గకుండా పశువుల ఎరువును తోలించి భూమిలో కలియదున్నాలి. |
| 3 | 08-08-2017 | నారు మడిని మాగుడు తెగులు నుండి కాపాడుటకు 30 గ్రా. కాపర్ ఆక్సి క్లోరైడ్ + 1 గ్రాము స్ట్రెప్టోసైక్లిన్ 10 లీటర్ల నీటికి కలిపి నారుమడి పూర్తిగా తడిచేలా పిచికారి వేయాలి |
| 4 | 08-08-2017 | తామర పురుగుల నివారణకు ఫిప్రోనిల గుళికలు సెంటు నారుమడికి 80 గ్రాముల చొప్పున వాడాలి |
| 5 | 14-08-2017 | మిరప నారు కట్టలను సూడోమోనాస్ ద్రావణములో (10మి.లీ. ఒక లీటరు నీటికి ) 20 నిమిషములు శుద్ధి చేసి నాటవలెను.బాగా పెరిగిన నారు తలలు తృంచి నాటుట వలన తామర పురుగుల తీవ్రతను తగ్గించవచ్చు |
| 6 | 14-08-2017 | మిరపలో బాగా చివికిన పశువుల ఎరువును (ఎకరానికి 20 బండ్లు) మరియు 200 కిలోల వేప పిండి వాడాలి |
| 7 | 21-08-2017 | ఆరోగ్యకరమైన నారు మొక్కలను కుదురుకు రెండు, మూడుకు మించకుండా నాటుకోవాలి |
| 8 | 21-08-2017 | మిరప నారు నాటేముందు నారు మొక్కల వేర్లను శిలీంధ్ర నాశక ద్రావకములో 20 నిమిషాలు ఉంచి నాటుకోవాలి. (కాపర్ ఆక్సి క్లోరైడ్ 30 గ్రాములు+స్ట్రెప్టోసైక్లిన్ 1గ్రాము 10 లీటర్ల నీటికి చొప్పున లేదా సూడోమోనాస్ 50 మి.లీ. 10 లీటర్ల నీటికి చొప్పున) |
| 9 | 21-08-2017 | మిరప నారు దశలో తామర పురుగుల నియంత్రణకు ఫిప్రోనిల్ 2 మి.లీ. లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలి |
| 10 | 04-09-2017 | మిరపలో వేరు పురుగు నియంత్రణకు 200కిలోల వేపపిండి వాడాలి. మెటారైజియం 2కిలోలు పశువుల ఎరువులో కలిపి వేయాలి |
| 11 | 04-09-2017 | తామర పురుగుల నియంత్రణకు ఫిప్రొనిల్ 2మి.లీ. నీటిలి కలిపి వాడాలి |
| 12 | 14-09-2017 | పై ముడత నివారణకు 2 మి. లీ. ఫిప్రోనిల్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. |
| 13 | 14-09-2017 | వేరు పురుగు నివారణకు 200 కిలోల వేప పిండి ఎకరాకు వాడాలి |

| | | |
|---|---|---|
| | | మరియు 5 కిలోల ఫోరేట్ 10జి గుళికలు ఎకరాకు వాడాలి. |
| 14 | 16-10-2017 | పై ముడత నివారణకు వేప నూనె (1 లీటరు) + ఫిప్రోనిల్ (400 మి.లీ.) కలిపి ఆకుల అడుగు తడిచే విధంగా పిచికారి చేయాలి. |
| 15 | 25-10-2017 | పైపాటుగా నీటి తడిని ఇచ్చినప్పుడు ఎకరానికి 50 కేజీల యూరియా + 25 కేజీల మ్యూరట్ ఆఫ్ పొటాష్ + 50 కేజీల వేప పిండి కలిపి వేయవలెను |
| 16 | 07-11-2017 | వడలు మరియు ఎండు తెగులు ఆశించినది. రాగి ధాతు శిలింద్రనాశకాలను (బ్లయిటాక్స్) 3 గ్రాములు లీటరు నీటికి చొప్పున కలిపి మొదళ్ళు బాగా తడపాలి |
| 17 | 14-11-2017 | మిరప:- గండు పూత పురుగు సోకుతోంది. వేప నూనె ఒక లీటర్ ఎకరాకు పిచికారీ చేయాలి. ఎక్కువగా సస్య రక్షణ మందులు వాడ వద్దు. |
| 18 | 21-11-2017 | వేరు భాగములో అధిక తేమ నిల్వ కుండా చూడాలి, తెల్ల నల్లి ఆశించినది అదుపులో ఉంచుటకు స్పైరోమెసిఫెన్ పావు లీటరు ఎకరాకు పిచికారీ చేయాలి. రసము పీల్చు పురుగుల వల్ల వైరస్ తెగుళ్లు వ్యాపిస్తాయి. కావున ఈ రసము పీల్చు పురుగులను అదుపు చేయాలి. |
| 19 | 04-12-2017 | లద్దె పురుగు నివారణకు నొవల్యూరాన్ 200 మీ.లి. ఎకరాకు వాడాలి. మంగు మరియు తెల్లమల్లి నివారణకు స్పిరోమెసీఫెన్ 200 మీ.లి. ఎకరాకు వాడాలి. ఆకుమచ్చ మరియు బూడిద తెగులు నివారణకు ఏమిస్టెర్ 150 మీ.లి వాడాలి. ప్రతిసారి మందులను మార్చి వాడుకోవాలి. |
| 20 | 19-12-2017 | కాయ కుళ్ళు మరియు తలమాడు అశించినది నివారణకు బ్లైయిటాక్స్ 750 ప్లాంటమైసిన్ 50 గ్రాములు కలిపి పిచికారి చేయాలి. |
| 21 | 27-12-2017 | నీరు అధికంగా పారించరాదు. బూడిద తెగులు నివారణకు కాంటాఫ్ 400 మీ.లి ఎకరాకు పిచికారీ చేయాలి. |
| 22 | 10-01-2018 | తొలిదశ లద్దె పురుగుల నివారణకు వేపనూనె 5 మి .లీ. + క్లోరిపైరిఫోస్ 2.5 మి .లీ. లీటర్ నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయాలి. |
| 23 | 19-01-2018 | తల మాడు మరియు కాయ కుళ్ళు నివారణకు అమిస్టార్ 250 మి. లీ. లేదా కాబ్రియోటాప్- 600 గ్రాములు లేదా నాటివో 160 గ్రాములు ఎకరాకు వాడాలి |
| 24 | 19-01-2018 | బూడిద తెగులు నివారణకు అమిస్టార్ 250 మి.లీ. లేదా ఇండెక్స్ 150 |

| | | |
|---|---|---|
| | | గ్రాములు ఎకరాకు వాడాలి |
| 25 | 25-01-2018 | గండు పూత/ గొట్టె కాయలు నివారణకు Triaziphos ఎకరాకు 400 మి.లీ. పిచికారీ చేయాలి. |
| 26 | 25-01-2018 | కాయ తొలుచు పురుగుల నివారణకు విషపు ఎరను (10 కిలోల తవుడు + 2 కిలోల తవుడు + ఒక లీటర్ మోనోక్రోటోఫాస్) సాయంత్రపు వేళల్లో పొలం లో సమం గా చల్లాలి |
| 27 | 31-01-2018 | పొగమల్లే పరాన్నజీవి కలుపు మొక్క నివారణకు 400 మి.లీ. పరక్వాట్ 24% ద్రావకం 200lt ల నీటిలో కలిపి మల్లె మీద మాత్రమే పడేటట్టు నాజల్ కు డోముపెట్టి పిచికారి చేయాలి. |
| 28 | 31-01-2018 | వేరు వ్యవస్థ లో అధిక తేమ ను నిలువకుండ చూడాలి. కొమ్మ ఎండు తెగులు కాయ కుళ్ళు తెగులు నివారణకు కాబ్రియోటాప్ 600 గ్రాములు ఎకరాకు పిచికారీ చేయాలి. |
| 29 | 05-02-2018 | తలమాడు మరియు కాయ కుళ్ళు తెగులు నివారణకు కస్టోడియ ఎకరాకు 250 మి.లీ. ఎకరాకు పిచికారీ చేయాలి. |
| 30 | 28-02-2018 | ఏక రీతిగా పండిన కాయలను విడతల వారీగా కోయాలి. మార్కెట్ లో మంచి ధర పలుకుటకు గ్రేడింగ్ చేయాలి కోతలకు ముందు పురుగు మందులను పిచికారీ చేయ రాదు. |
| 31 | 06-03-2018 | తెగుళ్ళుసోకని మొక్కల నుండి దృఢమైన కాయలను ఎంచుకొని విత్తనాలను సేకరించాలి. |
| 32 | 06-03-2018 | కాయ కుళ్ళు తెగులు నివారణకు అజోక్సీస్ట్రోబిన్ (అమిస్టర్) 200 మి. లీ. ఎకరాకు పిచికారీ చెయాలి. |
| 33 | 19-03-2018 | కాయకుళ్ళు తెగుళ్ల నివారణకు మాంకొజెట్ 3 గ్రా./లీ., ప్లాంతోమైసీన్ @ 2 గ్రా./లీ. పిచికారి చేయాలి. |
| 34 | 19-03-2018 | కాయతోలుచు పురుగు నివారణకు స్పైనోసడ్0.5/గ్రా ఎమమెక్టిన్ బెంజోయేట్ 0.3 గ్రా./లీ. పిచికారి చెయాలి. |
| 35 | 26-03-2018 | ఏకరీతిగా పండిన ఆరోగ్యమైన కాయలను తెగులు సోకని మొక్కలనుండి విత్తనముగా సేకరించుకోవాలి. మార్కెట్ లో మంచి ధర పొందుటకు కాయలను గ్రేడింగ్ చేయాలి. |